# కురుక్షేత్ర యుద్ధ వ్యూహాలు

మొన్న వారాంతంలో అంటే ఫిబ్రవరి పదవ తారీఖున తిక్కన గారు వ్రాసిన మహాభారతంలోని భీష్మ పర్వం చదువుతూ ఉంటే,ఒక అద్భుత మయిన సమాచారం దొరికింది. ఎవరికి అయినా ఈ సంగతులు తెలునో లేదో నాకు తెలియదు కానీ, నాకు మటుకు ఇప్పుడు తెలిసింది - కురుక్షేత్రంలో కురు పాండవ వీరులు ఎలాంటి యుద్ధ వ్యూహాలు రచించారో - వాటి పేర్లు ఏమిటో.

యుద్ధం మొదటి రోజున భీష్మ పితామహుడు "మానుష" వ్యూహాన్ని రచించి కౌరవుల సైన్యాన్ని ముందుండి నడిపించాడు అట. పాండవులు "అచల" వ్యూహాన్ని పాటించారు అట. ఈ యుద్ధ వ్యూహాల పేర్లే, వాటి రచనా తంత్రాన్ని తెలుపుతున్నాయి. భీష్మ పితామహుడు పరమ భాగవతోత్తముడు. ఆయన కౌరవులకి "అచల" రూపమయిన భగవత్వ్యూహము యొక్క సత్తా తెలియచెప్పడానికి, వారి దైవభక్తి రహిత మయిన యోగ్యతకి తగ్గట్టుగా మానుష వ్యూహం రచించాడు అట.

సరే అలా మొదలు అయిన యుద్ధంలో 1, 3, 5, 6, 7, 8, 11, 12, 16 రోజులలో కౌరవ పాండవులు ఇరువురు ఎదురు వ్యూహాలు పన్ని పోరాడారు అట. 4, 10, 15 రోజుల్లో అసలు వ్యూహ రచనలే లేవు అట. 9, 13, 14, 18వ రోజుల్లో కౌరవులు ఒక్కరే వ్యూహాన్ని రచించగా, 2, 17వ రోజుల్లో ఒక్క పాండవులే వ్యూహాన్ని రచించారు అట.

ఇలా రోజులవారీగా చూస్తే - పన్నబడిన వ్యూహాలు ఇలా ఉన్నాయి అనిపిస్తోంది



మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

1వ రోజు - మానుష, అచల - కౌరవ పాండవులు
2వ రోజు - క్రౌంచ - పాండవులు మాత్రమే
3వ రోజు -గరుడ, అర్ధేందు - కౌరవ పాండవులు
5వరోజు -మకర, శ్యేన - కౌరవ పాండవులు
6వ రోజు - క్రౌంచ, మకర - కౌరవ పాండవులు
7వ రోజు - మండల, వజ్ర - కౌరవ పాండవులు
8వ రోజు - కూర్మ, శృంగాటక - కౌరవ పాండవులు
9వ రోజు - సర్వతోభద్ర - కౌరవులు మాత్రమే
11వ రోజు - చక్ర, శకట - కౌరవ పాండవులు
12వ రోజు - గరుడ - కౌరవులు మాత్రమే
13వ రోజు - చక్ర, శకట - కౌరవ పాండవులు
14వ రోజు - చక్ర, శకట - కౌరవ పాండవులు
16వ రోజు - మకర, అర్ధేందు - కౌరవ పాండవులు
17వ రోజు - వ్యూహం పేరు తెలియలేదు - కానీ అర్ధేందు వ్యూహం అని ఊహిస్తున్నాను. తప్పు అయితే సరిదిద్దండి.
18వ రోజు - సర్వతోభద్ర - కౌరవులు మాత్రమే

మండలార్ధ, సూచి, దుర్జయ అని మరో వ్యూహాల ప్రస్తావన ఉంది కానీ అవి యే యే రోజుల్లో జరిగాయో సరిగ్గా తెలియలేదు.

అదండీ.. మొత్తానికి ఒక అద్భుత యుద్ధ వ్యూహ రచనా ఘట్టాన్ని నా మదిలో నిలిపిన ఆ తిక్కనామాత్యుల వారికి శతకోటి వందనాలు.ఈ వ్యూహాల గురించి మరింత వివరంగా పరిశోధించి మీ ముందుకు తీసుకుని వస్తాను. పద్మ వ్యూహం ఈ పైన పేర్కొన్న వాటిల్లో దేని కిందకు వస్తుందో అని సందేహం వచ్చింది కానీ - ఆ మధ్య ఎక్కడో ఈనాడు పత్రికలో చూసిన చక్ర వ్యూహం అనే చిత్రరాజాన్ని - ఒకాయన బొమ్మలతో చేసారు ఏదో ప్రదర్శనలో - ఆ చిత్రాన్ని గుర్తుకు తెచ్చుకుని సంతోషపడ్డాను.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మీకు ఏవన్నా వివరాలు తెలిస్తే పంపించమని విన్నపము

మీ వంశీ

Keywords: mahAbhArata yuddhamu lOni yuddha vyUhAlu, yuddha vyUham, pAnDava vyUham, kaurava vyUham, mAnusha, achala, kraunca, makara, SyEna, ardhEndu, manDalArdha, kuru pAnDava yuddha vyUhamulu, sarvatObhadra, chakra vyUham, padma vyUham, padma vyooham,



PDF created with pdfFactory trial version www.pdffactory.com